PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 05-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 240 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## పశ్చిమ బెంగాల్‌లో గెలుపెవరిది?



పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. 2011 నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ మరోసారి అధికార పగ్గాలు చేపట్టొచ్చని కొన్ని ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అంచనా వేశాయి. గత ఎన్నికల్లో 77 స్థానాలతో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించిన భారతీయ జనతా పార్టీ బెంగాల్‌లో అధికారంలోకి వస్తుందని మెజారిటీ సర్వేలు అభిప్రాయపడ్డాయి. ఈసారి ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందని మీరనుకుంటున్నారు?

# మ్యాజిక్ డ్రెయిన్స్‌తో పల్లెల్లో సరికొత్త విప్లవం

## ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి. సింధు




మ్యాజిక్ డ్రెయిన్స్ తో పల్లెల్లో పారిశుధ్య విప్లవం తెచ్చారు
గ్రామాల్లో మురుగునీటి సమస్యకు
ఇది చక్కటి పరిష్కార మార్గం
సిమెంటు డ్రెయిన్లతో పోలిస్తే 80 శాతం
నిర్మాణ వ్యయం ఆదా

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్స్' పథకంపై ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్ మెడలిస్ట్ పి.వి. సింధు ప్రశంసల జల్లు కురిపించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన గ్రామీణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన కోసం పవన్ కళ్యాణ్ విప్లవాత్మక ఆలోచనలను అమలు చేస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు.

## 'మేం సముద్ర దొంగల్లాంటి వాళ్లం'

### చర్చలకైనా, యుద్ధానికైనా సిద్ధమే: ఇరాన్





## మస్కట్‌లో చిక్కుకున్న మహిళ.. స్వదేశానికి రప్పించేందుకు పవన్ చర్యలు

హైదరాబాద్: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను సీఎం చంద్రబాబు కలిశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న పవన్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లారు. డిప్యూటీ సీఎంను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా పవన్ కల్యాణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

## లైంగిక వేధింపుల కేసులో ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్‌పై వేటు



## ఆలయ నిర్మాణానికి రూ.2.80 లక్షల విరాళం

వెల్దండ మండలం కొట్ర గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయానికి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి రూ. 2. 80లక్షల విరాళాన్ని అందజేశారు.



# ప్రతి గింజను కేంద్రమే కొనేలా ఒప్పించాలి

చేతనైతే రైతులకు న్యాయం చేయాలని, రాజకీయ లబ్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ మేరకు తుమ్మల శనివారం బండి సంజయ్‌కి లేఖ రాశారు. 'మేం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్నాం.

రాష్ట్రంలోని రైతులు పండించిన వరితో పాటు ఇతర పంటల్లో ప్రతి గింజను కొనేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ను కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారమే రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. కేంద్రం కొనే పంటలలో ఎకరానికి వచ్చే మొత్తం దిగుబడిలో 25% పరిమితి విధిస్తోంది. మిగిలిన పంటను కొనుగోలు చేస్తుంది.

## సింగరేణి చరిత్రలో మైలురాయి.. రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్.!



- 2,194 కోట్ల మెగా ప్రాజెక్టుకు కేంద్ర గ్రీన్ సిగ్నల్
- ఏడాదికి 210 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం
- 5,500 మందికి ఉపాధి భరోసా.. రీజియన్‌కు 25 ఏళ్ల జీవితం
- పర్యావరణహిత టెక్నాలజీతో మైనింగ్.. ఎన్టీపీసీకి ఇంధన బలం

## లక్సెట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలి: ఎమ్మెల్యే



మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు కోరారు. పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు 80 ఫీట్ల రహదారి వెడల్పును తగ్గించేది లేదని తేల్చి చెప్పారు. ఈ నెల 6వ తేదీ వరకు రోడ్డు వెడల్పులకు డెడ్‌లైన్. 7వ తేదీ నుంచి మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందితో కూల్చివేతలు ప్రారంభిస్తామన్నారు.

## కక్ష్యలోకి భారత్ 'దృష్టి'.. ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ ఉపగ్రహం



సింగరేణి కాలరీస్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రామగుండం (ఆర్‌జీ) కోల్ మైన్ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ నుండి ప్రాథమిక అనుమతులు లభించాయి. సుమారు 2,194.05 కోట్ల భారీ అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు, సింగరేణి చరిత్రలోనే ఒక విప్లవాత్మక అడుగుగా నిలవనుంది. తీయడమే ప్రధాన లక్ష్యంగా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది.

## అమరావతిపై పసలేని ఆరోపణలు చేస్తున్నారు: ప్రత్తిపాటి



# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక,మే -04 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రైతులకు ఎలాంటి ఇబ్బందులు యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించగా.. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,



అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్టంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియ జేయలన్నారు. కొనుగోలు కేంద్రాలలో తాగు నీరు, షామియానా, ఓఆర్ఎస్, ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ శాతం చూసే యంత్రాలు ఆటో మేటిక్ ప్యాడి క్లెనర్ లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఎక్కడా జాప్యం చేయకూడదని స్పష్టం చేశారు. హమాలీలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలను గ్రామ స్థాయి, మండల స్థాయి అధికారులు నిత్యం పరిశీలించాలని ఆదేశించారు. ఈ నెల ఆఖరు వరకు 80 శాతం ధాన్యము కొనుగోలు పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి గీత, జిల్లా సహకార శాఖ అధికారి రామక్రిష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యము, మొక్కల కొనుగోళ్లను వేగవంతం చేయాలి.

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో.**

మేకార్తి దినపత్రిక మే 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం మొక్కల కొనుగోలను వేగవంతం చేయాలని. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో వ్యవసాయ మార్కెట్ ముందు మెయిన్ రోడ్ పై రాస్తారో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరీ వెంకట మావో మాట్లాడుతూ మార్కెట్లకు వచ్చిన 15 రోజుల వరకు ధాన్యం, మొక్కజొన్నలను అమ్ముకునే పరిస్థితి లేదని గోనె సంచుల కొరత లారీలు రాక కొనుగోళ్ళు ఆగిపోతున్నాయని వెంటనే వేగవంతం చేయాలని రైతులు పంటను పండించడం ఒకే అయితే అమ్ముకోవడంలో అనేక ఇబ్బందులు పడుతూ రైతులు పడిగాపులు పడుతున్నారని తాలు పట్టే యంత్రాలు మార్కెట్లో ఉన్న వాటి రిపేరు చేయించలేక పనిలో లేవని ప్రైవేటు మిషన్లతో గంటకు వెయ్యి రూపాయలు చెల్లించి తమ ధాన్యాన్ని తాలు లేకుండా శు భ్రపరచుకుంటున్నారని ఎలాంటి వసతులు మార్కెట్లో కల్పించకుండా మార్కెట్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే రైతులకు గోనే సంచులు తెప్పించి ఇవ్వాలని, మార్కెట్లో రైతులకు అన్ని విధాల సౌకర్యవంతంగా కరెంటు రాత్రిపూట లైట్లు, మంచినీరు లాంటి వసతులు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు కొనుగోలను వేగవంతం చేయాలని లేని పక్షంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. అనంతరం తహసిల్దార్ దిలీప్ నాయక్, మార్కెట్ సెక్రటరీ రవికుమార్



రైతులకు గోనే సంచులను వెంటనే తెప్పించి కొనుగోలు వేగవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో ఈ రాస్తారోకో ధర్నాను విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు బోడిగం నర్సిరెడ్డి, నాగపురి కనకయ్య, నంగి మైసయ్య ,సూర్ల తిరుపతి, సత్తయ్య, యాడారం బ్రహ్మయ్య, మోకు ఇంద్రం, పండుగ యాదగిరి, శెట్టి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ప్రజావాణికి 220 దరఖాస్తుల రాక**
**- డివిజన్ స్థాయిలో ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి**

మేకార్తి దినపత్రిక, మే 04 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ప్రజావాణి అర్జీలపై అధికారులు దృష్టి సారించి, పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 220 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేటి నుండి డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓ లు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో బిజెపి సంబరాలు

**బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక మే 4 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మూడు రాష్ట్రాల్లో జెండా ఎగురవేసిన భారతీయ జనతా పార్టీకి ఇది సాధారణ విజయం కాదు... ప్రజల విశ్వాసానికి ప్రతీక ప్రజల ఆశీస్సులతో, అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన నరేంద్ర మోడీగారినాయకత్వానికి ఇది ఘనమైన గుర్తింపు. ఇది గెలుపు మాత్రమే కాదు -- ఇది అభివృద్ధి పై ప్రజల తీర్పు, ఇది దేశభక్తి పై ప్రజల నమ్మకం! ఈ గెలుపు ప్రతి కార్యకర్త శ్రమకు ఫలితం, ప్రతి ఓటు వెనుక ఉన్న విశ్వాసానికి గౌరవం! రానున్న రోజులలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆశ భావాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో రైతుల అష్ట కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం! ధాన్యం కొనుగోలు పేరుతో రైతులను మోసం చేస్తూ, రైతుల కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం! ధాన్యం కొనుగోలు పేరుతో రైతులను మోసం చేస్తూ, మాటలు ఎక్కువ -- పనులు శూన్యం! ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రైతులు సరైన గుణపాఠం చెప్పే సమయం త్వరలోనే ఆసన్నమైతది. రైతు వ్యతిరేక విధానాలు ఇక చాలు! కాంగ్రెస్ వైఫల్యాలకు ముగింపు పలకాలి!

ఇక దేశవ్యాప్తంగా ఇదే జోష్, ఇదే స్ఫూర్తి...భారత్‌లో భవిష్యత్తు మళ్లీ బిజెపిదే!ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ సర్పంచ్ లు పొన్నాల మహేష్ బండ సుకన్య దేవయ్య సీనియర్ నాయకులు రాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ శ్రీనివాస్ రవీందర్ కృష్ణ కాంత్ యాదవ్ శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ రమేష్ పుల్యా నాయక్ దేవాగౌడ్ మహేష్ యాదవ్.దేవరాజునాయకులుపాల్గొన్నారు

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 19 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

మేకార్తి దినపత్రిక, మే రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,



పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

మేకార్తి దినపత్రిక (మే 3 ) గన్నేరువరం మండల ప్రతినిధి



గన్నేరువరం గ్రామానికి చెందిన న్యాత ప్రేమ్ సాగర్ (30) శనివారం అర్ధరాత్రి తన ఇంటి వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది.స్థానికుల కథనం ప్రకారం ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తూ ఉండేవాడు. శనివారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లోనే ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. ఉదయం ఈ విషయం బయటపడడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. . ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జిల్లాలో ఉపముఖ్యమంత్రి,మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ.



మేకార్తి దినపత్రిక, మే 04 గంభీరావుపేట

మంగళవారం రోజున గంభీరవుపేట మండలంలో ఉపముఖ్యమంత్రి,మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.పర్యటన దృష్ట్యా గంభీరవుపేట మండలంలో ఏర్పాట్లను,హెలిప్యాడ్ ను ఎస్పీ గారు స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి,అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి,ఎల్లారెడ్డిపేట సి.ఐ వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సదస్సుకు రైతులకు ఆహ్వానం

మేకార్తి దినపత్రిక మే 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ జంగారఘవ రెడ్డి ఆయిల్ పామ్ అభివృద్ధి దిశగా బచ్చన్నపేట మండలం శ్రీనివాస్ గార్డెన్‌లో 05-05-2026, మంగళవారం ఉదయం 11.00 గంటలకు నిర్వహించబోయే ఆయిల్ పామ్ సదస్సుకు జనగామ ప్రాంతంలోని రైతులందరూ పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా కోరుతున్నాను.ఆయిల్ పామ్ పంట రైతులకు లాభదాయకమైన కమర్షియల్ పంటగా నిలుస్తోంది. ఈ సదస్సులో ఆయిల్ పామ్ సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ఆదాయ అవకాశాలు వంటి ముఖ్య అంశాలపై వివరాలు అందించబడతాయి. కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తప్పకుండా హాజరై సదస్సును విజయవంతం చేయగలరని జనగామ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గం ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.

# ఒంటరి పోరాటం - చారిత్రక విజయం.

మేకార్తి దినపత్రిక మే 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




టీవీకే అధినేత విజయ్ రాజకీయాల్లోకి వచ్చిన తరువాత జాతీయ మీడియా సంస్థ ఎన్డీటీవీకి ఇచ్చిన తన మొదటి ఇంటర్వ్యూలో తన రోల్ మోడళ్లలో ఎం. జి. రామచంద్రన్, జె. జయలలిత, ఎం. కరుణానిధి వంటివారు ఉన్నారని పేర్కొన్నడటం విశేషం. విజయ్ పార్టీని ప్రకటించినప్పుడు అందరూ నవ్వుకున్నారు. కానీ ఆ నవ్వులే ఇప్పుడు నోళ్లు నొక్కుకొనేలా చేశాడు జోసెఫ్ విజయ్.జోసెఫ్ విజయ్ ప్రధానంగా యువత, మహిళల ఓటు బ్యాంకును రాబట్టడంలో సక్సెస్ అయ్యారు.. తమిళనాడులో ఉన్న లక్షలాది మంది అభిమానులు విజయ్ కు ఈ ఎన్నికల్లో అండగా నిలిచారు.. అలా విజయ్ తమిళనాడు ప్రజల నాడిని సులువుగా పట్టాడు. తన మ్యానిఫేస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే కాకుండా, ఏ పార్టీతోనూ కలవకుండా తాను ఒంటరిగా పోటీ చేస్తానని ప్రకటించి తన ధైర్యాన్ని చెప్పకనే చెప్పాడు.. ఆ ధైర్యానికి తమిళ తంబిలు ఫిదా అయినట్లే కనిపిస్తుంది... విజయ్ జోసెఫ్ పార్టీ టీవీకే కు వస్తున్న ఆధిక్యత చూస్తుంటే దళపతి మరో ఎంజీఆర్ లా మారినట్లే కనిపిస్తుంద్ని

# రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన జూనియర్ అసిస్టెంట్



మేకార్తి దినపత్రిక, మే ప్రతినిధి

తెలంగాణ : రూ.లక్ష లంచం తీసుకుంటూ ఓ అవినీతి అధికారిని ఏసీబీకి పట్టుబడింది. బోరబండ +నవీజ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీలత ఇంటి నిర్మాణ అనుమతి ఫైల్ క్లియర్ చేసేందుకు బాధితుడి నుండి రూ.5 లక్షల లంచం డిమాండ్ చేసింది. అందులో భాగంగా రూ.లక్ష తీసుకుంటుండగా ాజదీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమెను అరెస్టు చేసి, కేసు నమోదు చేశారు

# తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

మేకార్తి దినపత్రిక మే 4 గంభీరావుపేట మండల రిపోర్టర్

ప్రపంచ కార్మిక దినోత్సవం 140,వ మేడే, వారోత్సవం మే 1 నుండి 10 వరకు కార్యక్రమంల సందర్భంగా ఈ రోజు తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయు జిల్లా అధ్యక్షులు ముద్రకొల ఆంజనేయులు ఆధ్వర్యంలో "మే" డె జెండా ఆవిష్కరణ బీడీ కార్మికుల తో ఎగరవేయడం జరిగినది ఈ సందర్భంగా ఈ సమావేశానికి, ముఖ్యఅతిథిరాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, హాజరైనారు ఈ రోజు గంభీరావుపేట మండల కేంద్రంలో కేంద్రం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ , గంభీరావుపేట్ లో బీడీ కంపెనీ వద్ద ఏర్పాటు చేసిన సమావేశం లో ,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...ప్రపంచ కార్మిక "మేడే" దినోత్సవాన్ని బహుజన కార్మిక ఐక్యత వారోత్సవాలుగా గ్రామ గ్రామ ఘనంగా జరుపుకుందాం1886లో అమెరికాలోని చికాగో నగరం హేమార్కెట్లో సమావేశం ఏర్పాటు చేసుకోని8 గంటల పని దినాలు, సెలవు దినాల కోసం శాంతి యుతంగా



జరుగుతున్న కార్మికుల సమావేశంపై అమెరికన్ సామ్రాజ్యవాద దోపిడి పోలీస్ మూకలుజరిపిన కాల్పుల్లోకొంతమందిమృతిచెందారు.అనేక మంది గాయపడ్డారు. ఈకార్యక్రమానికి నాయకత్వం వహించిన నాయకులను ఉరి తీశారు.ఆ కార్మిక పోరాట యోధుల ఆత్మబలిదానాలతో ఈరోజు ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు కనీ వేతనం.కార్మికహక్కులసాధించబడ్డాయి.బీడీ కార్మికులు కు 41 జీవో అమలు చెయ్యాలి నెలకు 26 రోజుల పని కల్పించి నాణ్యమైన తునికి ఆకు తంబకు ఇవ్వాలి. జిఎస్టి బీడీ పరిశ్రమ నుండి తొలిగించాలి.బీడీ కార్మికుల కు కాటఫ్ తేదీ ని తొలిగించి 4016 జీవన భృత్తి ఇవ్వాలి 50 వయసు దాటినా కార్మికురా లకు పింక్షన్ 6000 ఇవ్వాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి.మరణించిన కార్మికులకు 7 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలి.తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో బీడీ, మున్సిపల్, గ్రామ పంచాయతీ, ట్రాన్స్పోర్ట్, భవన, ఇతర నిర్మాణ, శాఫ్అండ్ ఎస్టాబ్లిష్ మెంట్,వివిధ ప్రభుత్వ శాఖల్లో బహుజన కార్మిక వర్గందాదాపు కోటిన్నర మంది ఉంటే, గ్రామీణ ప్రాంతాల్లో మరో 60 నుండి 70 లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఉంటారు. ప్రజా ప్రభుత్వమని చెప్పే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బహుజన కార్మిక వర్గానికి కనీస వేతనాలు అమలు చేయడానికి కానివ్వండి సంక్షేమానికి కానివ్వండి ఎలాంటి కృషి చేసిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో బహుజన కార్మిక వర్గ దినోత్సవంగా గ్రామ గ్రామ ఘనంగా జరపాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ఎల్ టి యు తెలంగాణ రాష్ట్ర పిలుపునిస్తున్నది.ఈ కార్యక్రమం.లొబీడీకార్మికులుస్వప్నయాదవ్వ,బాలక్ష్మి,లక్షి ్మషేమిమ్,స్వప్న,మమత,లావణ్య ,లత స్వప్న,రమాదేవి, సునీత, లక్ష్మి,తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, దేవేందర్, శ్రీనివాస్, నర్సింలు, సురేష్, దేవయ్య, కార్మిమ్,తదితరులు పాల్గొన్నారు,

# పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిశాంత్ రెడ్డి

మేకార్తి దినపత్రిక,



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో చిట్యాల శ్రీకాంత్-సరిత లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వారికి ఇల్లు మంజూరు కాగా నేడు వారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని చిట్యాల సరిత శ్రీకాంత్ లకు,కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి గ్రామ సర్పంచ్ కాసరపు భవాని అరవింద్ గౌడ్ సర్పంచ్ కొలగాని జలంధర్ లు ఈ కార్యక్రమంలో సురవేణి రవి వార్డు సభ్యులు శ్రీపతుల శంకరయ్య ఎంద్రికాయల గంగాధర్ కనకరాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్

మేకార్తి దినపత్రిక (మే 3) గన్నేరువరం మండల ప్రతినిధి

గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ అజయ్ వర్మ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సుప్రీమ్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం రోజున ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివ కుమార్ ప్రారంభించారు.లండన్‌లో శిక్షణ పొందిన డా. తిరుపతి సిరవేణి ఆధ్వర్యంలో గ్రామస్తులకు బిపి, షుగర్, సి బి పి, ఈ సి జి, పరీక్షలు ఉచితంగా చేసి, మందులు అందజేశారు. ఉదయం ప్రారంభమైన ఈ ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ న్యాయం, ఆరోగ్యం రెండూ ప్రతి పౌరుడి హక్కు. అని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలనీ, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన. నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. సర్పంచ్ అజయ్ వర్మ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తమ పాలకవర్గం కృషి చేయాలనే ఆలోచనతో ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి మా ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని , కరీంనగర్ వెళ్లలేని పేద ప్రజల కోసమే ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు..జిల్లా జడ్జి శివకుమార్ ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించడం సంతోషకరంగా, గర్వంగా ఉందన్నారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన సుప్రీమ్ హాస్పిటల్స్



యాజమాన్యానికి, డాక్టర్ తిరుపతి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ లింగంపల్లి నాగరాజు ,న్యాయవాదులు తుమ్మ ప్రభాకర్ జేరిపోతుల మహేందర్ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఖిలా వరంగల్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

## సన్ లైఫ్ హాస్పిటల్ అదినేత డాక్టర్ అనంతుల అన్వేష్...

మేకార్తి దినపత్రిక,



ఖిలా వరంగల్ పడమరకోట చమన్ వద్ద సన్ లైఫ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ అనంతుల అన్వేష్ జనరల్ ఫిజీషియన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ పాల్గొని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ... మీ నేస్తం హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ నవకృష్ణ జనరల్ ఫిజీషియన్,సన్ లైఫ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొని 200 మందికి బీపీ,షుగర్,ఎచ్చి పరీక్షలు చేసి మందులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మీ నేస్తం హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకులపెల్లి యాకోబు సభ్యులు నమ్మిండ్ల కుమారస్వామి,బండి రాజు, కొండ్ర రాజు,రాజబోయిన యాకయ్య , మిట్టపల్లి కట్టమల్లు, రాజబోయిన సందీప్, కొత్తపెల్లి శ్రీనివాస్, ఆకులపల్లి వినోద్,పోషాల సారంగపాణి,గద్దల ఆశీర్వాదం, పోషాల సురేష్ , వంగ దయాకర్,మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

## - వారి మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు

మేకార్తి దినపత్రిక, మే 04 వేములవాడ



సిరిసిల్ల పట్టణానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులు ఇటీవల హైదరాబాద్ ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులు బొల్లి రాజు, బొల్లి రామ్మోహన్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు..

వారి మృతి చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని విప్ ప్రార్థించారు..

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక, మే రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన పిట్టల స్రవంతి తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు తక్షణమే స్పందించారు..

నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,50,000 రూపాయల విలువ గల ఎల్ఓసి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వార్పిన్ కార్మికుల కూలి పెంచాలని. ర్యాలీ.

## కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా చేసి కలెక్టర్ కి వినతి పత్రం అందజేత




మేకార్తి దినపత్రిక, మే రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఈ కార్యక్రమంలో . ము శం రమేష్. కోడం రమణ. సిరిమల్ల సత్యం.. శ్రీరామ్ సదానందం. అన్నల్దాస్ గణేష్. ఉడుత రవి. మచ్చ వేణు. బుట్లవెంకటేశం. ఐరన్ ప్రవీణ్. 150 మంది వార్పర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ము శం రమేష్ మాట్లాడుతూ కార్మికుల సమస్య వెంటనే పరిష్కారం చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగింది ఈ సమ్మె కొనసాగుతూ అనుబంధ రంగాల కార్మికుల మీద ప్రభావం పడుతుంది యజమానులు మొండిగా వివరించకుండా కూలి పెంచాలని అన్నారు. వెయ్యి పోగులు లకు 38 రూపాయల అడుగుతే 37 రూపాయలు కాడికి యజమానులు ఇస్తామని అగ్రిమెంటు రమ్మని చివరికి మళ్ళీ 36 కాడికి అగ్రిమెంట్ చేస్తామనడం యజమానుల వైఖరి సరైనది కాదు ఒక్క భీముకు. ఒక రూపాయి పెంచితే మూడు రూపాయలు మాత్రమే పెరుగుతుంది. నెలకు 300 రూపాయలు మాత్రమే పెరిగే దానికి ఇంత రాద్ధాంతం యజమానులు చేయడం సరి అయినది కాదు యజమానులు వార్పిన్ కార్మికులపై కక్ష సాధింపు ధోరణి కొనసాగించకుండా సమస్య పరిష్కరించాలని అన్నారు 37 రూపాయల కూలి అగ్రిమెంట్ జరిగే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు

# గంభీరావుపేట లో ఉపముఖ్యమంత్రి,మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ.



మేకార్తి దినపత్రిక మే 4 గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట మండలంలో ఉపముఖ్యమంత్రి,మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.పర్యటన దృష్ట్యా గంభీరవుపేట మండలంలోఏర్పాట్లను,హెలిప్యాడ్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం. స్వయంగా అధికారులతో కలిసిక్షేత్రస్థాయిలో పరిశీలించి,అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పీ వెంటడిఎస్పీనాగేంద్రచారి,ఎల్లారెడ్డిపేట సి.ఐ వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర నాయకులు రామ్ సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఉచిత టీజీ టెట్ శిక్షణ తరగతులు ప్రారంభం




మేకార్తి దినపత్రిక,

దామెర విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బీజేపీ రాష్ట్ర నాయకులు దామెర.రామ్ సుధాకర్ రావు ఆధ్వర్యంలో టీజీ టెట్ ఉచిత శిక్షణా తరగతులు ఆదివారం జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర నాయకులు రామ్ సుధాకర్ రావు ఎంతో చక్కని ఆలోచన చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత టీజీ టెట్ శిక్షణ ఇప్పించి మరియు ఉచిత స్టడీ మెటీరియల్ కూడా అందించి యువత భవిష్యత్తును తీర్చిదిద్దే చక్కటి కార్యక్రమాన్ని దామెర.రామ్ సుధాకర్ మన ధర్మపురి పట్టణంలో తీసుకోవడం చాలా సంతోషకరమైనటువంటి విషయం అన్నారు రామ్ సుధాకర్ అందించినటువంటి ఈ చక్కటి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రుల ఆశయాలను మరియు మీ కలను నెరవేర్చుకోవాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రత్న కుమార్

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రత్నకుమార్.**

మేకార్తి దినపత్రిక,

కొత్తగూడెం మే 3( ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం నందు జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నెంబర్ దీఖ ×ం 11/2025 ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాల పైన చర్చించి తీర్మానం చేయడమైనది. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ల సంక్షేమం, మరియు ఇతర సమస్యలపై కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా మే 3 వ తేదీన “అంతర్జాతీయ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని” జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది. 1991 లో యునెస్కో సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానం మేరకు ఈ దినోత్సవాన్ని మే 3 న ప్రతి ఏటా నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1993 లో తీర్మానం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా మే 3 న పత్రికా స్వేచ్ఛ దినోత్సవం గా నిర్వ హించాలని పిలుపు ఇచ్చింది. పత్రికా



స్వేచ్ఛకు, భావ ప్రకటనా స్వేచ్ఛ కు నేడు ఎదురవుతున్న సవాళ్లు, ప్రమాదాల గురించి పౌర సమాజానికి, ప్రభుత్వాలకు గుర్తు చేయడం, స్వేచ్ఛా పరిరక్షణకు పోరాడటం, మీడియా సంస్థల పై, సిబ్బంది పై పెరిగి పోతున్న నిర్బంధాలు, దాడులు, హత్యలు, గురించి సమాజం దృష్టిలో పెట్టడం, జర్నలిస్టుల భద్రత పై ప్రత్యేక చట్టం కోసం ఒత్తిడి తేవడం, వృత్తిలో ఆదర్శ ప్రాయ మైన కృషి చేసిన మహనీయులను గౌరవించుకోవడం, విధి నిర్వహణ లో అసువులు బాసిన పాత్రికేయులను స్మరించుకోవడం వంటివి ఈనాటి దినోత్సవం లోని ముఖ్య అంశాలు. వివిధ దేశాలలో పత్రికా స్వేచ్ఛ స్థితి గతుల గురించి ఒక ఇండెక్స్ ను కూడా విడుదల చేస్తారు. మే 3 కోసం ప్రతి ఏటా యునెస్కో ఒక థీమ్ ను ప్రకటిస్తుంది. ఈ దినోత్సవానికి సంబంధించిన అంతర్జాతీయ స్థాయి కార్య క్రమం మే1 నుండి 3 వరకూ ఇథియోపియా రాజధాని అడిస్ అబాబా లో జరుగుతోంది. జర్నలిజం లో విశేష కృషి చేసిన వ్యక్తికి గాని, సంస్థకు గానీ అవార్డ్ ను యునెస్కో అంద చేస్తుంది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను స్థాపించిన నవంబర్ 16 ను జాతీయ పత్రికా దినోత్సవంగా మన దేశం లో ప్రెస్ కౌన్సిల్ పిలుపు మేరకు నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో పాదమైన పాత్రికేయం స్వేచ్ఛ గా సమాజ శ్రేయస్సు పరిరక్షణలో గౌరవంగా ముందుకు సాగాలని కోరుకుంటూ మిత్రులు అందరికీ “అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ”దినోత్సవ శుభాకాంక్షలు సందర్భంగా పాత్రికేయ మిత్రులకు శు భాకాంక్షలు తెలిపిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రత్నకుమార్, జిల్లా కార్యదర్శి సతీష్ ట్రెజరర్ గోపి, జిల్లా కమిటీ సభ్యులు బరిగెల భూపేష్, సతీష్, నాగయ్య, పోలయ్య కౌశిక్ సందీప్ రాజేశ్వరి రంజిత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ఐదు లారీలు మరియు ఒక జేసీబీ ను సీజ్ చేసిన జిల్లా పోలీసులు

మేకార్తి దినపత్రిక,



అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆదివారం ఉదయం ఐదు లారీలు,ఒక జేసిబీ ను జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగింది. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలను,దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీ,బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలు మరియు ఒక జెసీబీను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత శాఖాధికారులతో సమన్వయం పాటిస్తూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టుబడిన ఇసుక అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపనతో యాడారం లో వేడుకల సందడి..

మేకార్తి దినపత్రిక,

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని యాడారం గ్రామంలో శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా ఏర్పాటు చేసి, అంగరంగ వైభవంగా పలు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యాడారం ముదిరాజ్ సదర్ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాల ఊరేగింపు, ప్రతిష్టాపన, ప్రాణ ప్రతిష్ఠ, హోమం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఒగ్గు కళాకారుల చేత ఒగ్గు కథ కార్యక్రమం కూడా నిర్వహించబడనుంది. తదుపరి రోజు పోచమ్మ బోనాలు, మరుసటి రోజు పెద్దమ్మ బోనాలు నిర్వహించడంతో పాటు, అనంతరం శ్రీ పెద్దమ్మ-పెద్దరాజుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరపనున్నట్లు తెలిపారు. కార్యక్రమం ముగింపులో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పుణ్యకార్యక్రమాలను విజయవంతం చేయడానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని యాడారం ముదిరాజ్ సదర్ సంఘం తరపున ఆహ్వానం తెలిపారు. శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పండగను ఘనంగా



నిర్వహించేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.



# గుడెప్పాడ్ జంక్షన్ లో చలివేంద్రం

మేకార్తి దినపత్రిక,

వరసిద్ధు వాటర్ ప్లాంట్ కామారం వారి మొదటి వార్షికోత్సవం సందర్భంగా గుడెప్పాడ్ జంక్షన్ లో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడెప్పాడ్ మరియు కామారం గ్రామ సర్పంచులు పరికి రమేష్ బాబు,తోట కుమారస్వామి పాల్గొని ప్రారంభించడం జరిగింది. అనంతరం గుడెప్పాడ్ సర్పంచ్ పరికి రమేష్ బాబు మాట్లాడుతూ సామాజిక సేవ చేయాలని ఆలోచన రావడం అభినందించదగ్గ విషయమని, ఇంతటి మండు టెండల్లో ప్రయాణికుల సౌకర్యార్థం వరసిద్ధు వాటర్ ప్లాంట్ వారు చలివేంద్రం ఏర్పాటు మంచి విషయం అని కొనియాడారు కామారం గ్రామ సర్పంచ్ తోట కుమారస్వామి మాట్లాడుతూ గుడెప్పాడ్ జంక్షన్ లో రోజు వేల మంది ప్రయాణికుల ప్రయాణిస్తారని వారి దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం పెట్టడం మంచి ఆలోచన అని చెప్పడం జరిగింది. అనంతరం వరసిద్ధు వాటర్ ప్లాంట్ నిర్వాహకులు బూర వరుణ్ గౌడ్ మరియు చందు గౌడ్ మాట్లాడుతూ గుడెప్పాడ్ గ్రామపంచాయతీ వారి సహకారంతోనే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తూ మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలపడం జరిగింది ప్రయాణికులు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు చల్లటి నీళ్లు తాగుతూ సంతోషం వ్యక్తం చేశారు

# పాల్వంచ సంజయ్ నగర్ లోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ దాసాంజనేయ స్వామి జీవధ్వజ (ధ్వజస్తంభం), శిఖరయంత్రం ప్రతిష్టా మహోత్సవం పూజా మహోత్సవాలు.

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.**

మేకార్తి దినపత్రిక,

పాల్వంచ పట్టణ పరిధిలోని 48వ డివిజన్ సంజయ్ నగర్ లో ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శ్రీ దాసాంజనేయ స్వామి జీవధ్వజ (ధ్వజస్తంభం), శిఖరయంత్ర ప్రతిష్ట, దాసాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాంచరాత్రాగమ పండితులు శ్రీ కందాళ సింహాద్రి ఆనంద కుమారాచార్యులు



ఆధ్వర్యంలో కుంభ ప్రోషణ, ప్రాణ ప్రతిష్ట, కుంభ, గో, జ్వాల, దర్పణ, కన్యా దర్శనాదులు, ప్రథమ దర్శనము వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవము నిర్వహించారు. మహా అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు.?ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్, మాజీ జడ్పీటీసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, గ్రామ పెద్దలు కంచర్ల బాలకృష్ణ, బుడగం సునీల్ , గాజుల సుధాకర్, దొనికెన రాము, బొల్లం రఘు తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

మేకార్తి దినపత్రిక,

పెబ్బేరు మండలం తోమాలపల్లి దగ్గర ఉన్న జూరాల కాలువలో ఆదివారం రోజు మహారాష్ట్ర లాతూర్ కు చెందిన హర్షద్ 21 సంవత్సరాలు హర్షద్ ఫ్యామిలీ లాతూర్ నుండి తిరుపతి వెళ్లి తిరిగి వస్తుండగా తోమాలపల్లి దగ్గర జూరాల కాల్వ దగ్గర వాళ్ళ ఫ్యామిలీ వంటలు చేసుకుంటూ ఉండగా హర్షద్అనే వ్యక్తి అక్కడ కాల్వ దగ్గరికి వెళ్ళాడు వెంటనే ఫీర్స్ వచ్చి అతను కాల్వలో పడిపోయాడు కాల్వలో బుడుగలు రావడం చూసి ఏదో కాల్వ లోపల కదులు తుందని ఒక అతను చూసి 108 కు సమాచారం ఇవ్వడం జరిగింది. 108 సిబ్బంది ఖాజా మరియు మాసుశీబాబా అక్కడికి హుటాహుటిన చేరుకున్నారు 108 సిబ్బంది అతను తల్లడిల్లడం చూసి కాలువలోకి దిగి రిస్కు తీసుకొని అక్కడ ఎక్కడానికి కూడా రాని పరిస్థితిలో అతనిని 300

# మార్కెట్ యార్డులో సీసీ బెడ్డు లేక, సకాలంలో బ్యాగులు ఇవ్వక అవస్థలు పడుతున్నారైతులు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ .దేశ నాయక్**

మేకార్తి దినపత్రిక,

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట లోని మార్కెట్ యార్డ్ లో సీసీ బెడ్ లేక ధాన్యం ఆరేయడానికి రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ా. దేశ్యానాయక్.. ఆరోపించారు. ఈరోజు సిపిఎం పార్టీ తరఫున అచ్చంపేట లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అక్కడ రైతులతో మాట్లాడిన సిపిఎం బృందానికి రైతులు వారి యొక్క బాధలను వెల్లడించారు. ధాన్యం తెచ్చి మూడు రోజులైనా ఎవరు పట్టించుకోవడంలేదని,



సరిపడా బ్యాగులు ఇవ్వక స్వయంగా మేమే కొని తెచ్చుకున్నమ్మని, సిసి బెడ్డు లేదు ఆరేసిన ధాన్యం సగం మట్టిలో కలిసిపోతుంది అని రైతులు వాపోయారు. కనీసం తాగడానికి మంచి నీళ్లు దొరకడం లేదని, మహిళా రైతులకు టాయిలెట్స్. లేవని, అన్నారు. ప్రభుత్వం పేరుకు మాత్రమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, సౌకర్యాలు కల్పించడం మర్చిపోయారనీ ఆరోపించారు. రైతులను పట్టించుకోకపోతే తరుపున ఆందోళనచేయడానికి సిపిఎం పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్.వెంకటయ్య, రైతు సంఘం నాయకులు జి పర్వతాలు, వాల్య నాయక్ పాల్గొన్నారు.

# ఆత్మకూరుకు కాంగ్రెస్‌లో గౌరవ స్థానం

**రేవూరి రణధీర్ రెడ్డి హన్మకొండ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక**

మేకార్తి దినపత్రిక,



ఆత్మకూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు రేవూరి రణధీర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో కీలక గౌరవం దక్కింది. హన్మకొండ కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియామకం పొందడం గ్రామానికి గర్వకారణంగా మారింది. ఈ నియామకంతో ఆత్మకూరు ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. స్థానికులు, పార్టీ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రణధీర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు, అలాగే డీసీసీ అధ్యక్షులులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజాసేవ కోసం మరింత కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ,రాష్ట్ర ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి భేటీ

**సీపీఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలి... రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి**

మేకార్తి దినపత్రిక,

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం టీజీ సిపిఎస్ఈయు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలి, ఓపిఎస్ ను పునరుద్దించడం తో పాటు సీపీఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వచ్చినట్లు తెలిపారు.ఆదివారం టీజీ సీపీఎస్ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి మాట్లాడుతూ సీఎంఓ పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ,రాష్ట్ర ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి భేటీ అయినట్లు తెలిపారు.ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారన్నారు. సిపిఎస్ ఉద్యోగుల తరపున టిజీ సిపిఎస్ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి, టీజీఈ జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జాక్ నాయకులు పాల్గొన్నట్లు వెల్లడించారు.సిపిఎస్ రద్దు చేయాలని ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరుతూ పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించినట్లు తెలిపారు.పదవీవిరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగుల పిఆర్ఏఎన్ అకౌంట్ లో ఫైనల్ పేమెంట్ సెటిల్మెంట్ జరగకపోవడం తో వారికి రావాల్సిన పెన్షన్ బెనిఫిట్స్ మరియు పెన్షన్ రావడం లేదని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. సీపీఎస్ ఉద్యోగులు చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ తో పాటు ప్రభుత్వం చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ సకాలం లో చెల్లించుట గురించుట గూర్చి వివరించినట్లు వెల్లడించారు. సీపీఎస్



ఉద్యోగులకు కరువు భత్యం వాయిదాలలో కాకుండా ఏక మొత్తంగా చెల్లించాలన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ ను కేంద్ర ప్రభుత్వ గజెట్ నోటిఫికేషన్ ప్రకారం 14 శాతం కు పెంచుట గురించి వివరించడం తో వివిధ డిమాండ్ల తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్ర లలో సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించారని విషయాన్ని తెలిపినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో టీజీ సిపిఎస్ఈ యు గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్ లు పాల్గొన్నట్లు తెలిపారు.

# చరిష్మా నూతన వస్త్ర పుష్పాలంకరణలో మడే పూర్ణిమ బిక్షపతి దంపతులు

**– ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ**

మేకార్తి దినపత్రిక,

చిన్నారి చరిష్మా కి నూతన వస్త్ర పుష్పాలంకరణ చేసి ఆశీర్వదించిన మడే పూర్ణిమ బిక్షపతి దంపతులు ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లి గ్రామంలో ఆదివారం నాడు పోడెం శ్రీనివాసరావు సావిత్రమ్మ దంపతుల కుమార్తె చిన్నారి చరిష్మా కి నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమము ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా కాంగ్రెస్



నాయకురాలు మడే పూర్ణిమ ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి హాజరైనారు మడే పూర్ణిమ చిన్నారిని చక్కగా నూతన వస్త్ర పుష్పాలతో అలంకరించి నిండు మనసుతో దంపతులు ఇద్దరు ఆశీర్వదించినారు చిన్నారి చరిష్మా తన విద్యాభ్యాసాన్ని చాలా శ్రద్ధతో వినయ విధేయతలతో కొనసాగిస్తుందని తాను చదువులో ముందు ఉంటూ తల్లిదండ్రులను ఎంతో గర్వంగా సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెడుతుందని సమాజంలో ఉన్నత స్థానంలో తల్లిదండ్రులను నిలపడమే కాకుండా తాను భవిష్యత్తులో చక్కటి ప్రతిభను కనపరుస్తూ ఉన్నత విద్యావంతురాలై ఈ దేశానికి గొప్ప సేవ చేసే స్థాయిలో ఎదగాలని నిండు మనసుతో ఆశీర్వదించినారు వీరితోపాటు మంగపేట మండలం విద్యాశాఖ అధికారి పోదాం మేనక నరసింహసాగర్ మాజీ సర్పంచ్ ఎట్టి పాపారావు ప్రధానోపాధ్యాయులు బోధ బోయిన నర్సింగరావు మొదలగువారు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డులు పొందిన కర్రోల్ల నవజీవన్ మరియు కర్రోల్ల అన్నమ్మ ను సన్మానించిన బాల్య మిత్రులు.



మేకార్తి దినపత్రిక మే 04

డాక్టర్ బాబు జగ్జీవన్ రావు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున గౌరవ ప్రదమైన దళితరత్న అవార్డులను కర్రోల్ల నవజీవన్ మరియు కర్రోల్ల అన్నమ్మ కు అందజేశారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల్య మిత్రులు కలిసి దళిత రత్న అవార్డులు పొందిన కర్రోల్ల నవజీవన్ మరియు కర్రోల్ల అన్నమ్మ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బాల్య మిత్రులు మాట్లాడుతూ సామాజిక సేవలో ఇంకా విశేషంగా కృషిచేసి మరెన్నో అవార్డులు పొందాలని బాల్య మిత్రులు అన్నారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన కర్రోల్ల నవజీవన్ అన్నమ్మ బాల్య మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం: కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

మేకార్తి దినపత్రిక,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా మంజూరు అయినా మెట్పల్లి పట్టణంలో ని ఇంద్ర నగర్ లో నూతన ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇంతకుముందు కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా జువ్వాడి. నర్సింగరావు మాట్లాడుతూ పేదల సొంతింటి కలలు నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ వైస్



చైర్మన్ కోరుట్ల మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మునిసిపల్ కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సిరిసిల్లలో నూతనంగా ఏర్పాటు చేసిన భజరంగ్ ఫిట్నెస్ వరల్డ్ ను

**– సందర్శించిన చల్మెడ సిరిసిల్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన భజరంగ్ ఫిట్నెస్ వరల్డ్ సెంటర్ ను**

**– వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు**

మేకార్తి దినపత్రిక, మే రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య తో కలసి సందర్శించారు. ప్రతి ఒక్కరు వ్యాయామం అలవాటు చేసుకుని శారీరకంగా దృఢంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు వారికి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, ముత్త మహేష్ తదితరులు ఉన్నారు.

# అచ్చంపేట పట్టణంలో ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాల నిర్వహణ**

మేకార్తి దినపత్రిక,

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఐఎన్టీయూసీ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 79 వ సంవత్సరం పూర్తి చేసుకుని 80 సంవత్సరాల్లో అడుగుపెట్టిన ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవాన్ని ఐఎన్టియుసి జండా ఆవిష్కరణ కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి గారి నాయకత్వంలో అచ్చంపేట ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్



గారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ గారి సూచన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడుకాశన్న యాదవ్, ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షులు మౌలానా ,ఉప్పునుంతల మండల్ అధ్యక్షులు రామచంద్రయ్య, తాలూకా సహాయ కార్యదర్శి శ్రీరాం నాయక్, ఉప్పునుంతల మండల్ సహాయ కార్యదర్శి కాసిం, రఘు, రాజు, మహేష్, వెంకటేష్, ఉస్మాన్, తాలూకా సహాయ కార్యదర్శి మాస్కుల మల్లేష్ తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com